క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీవిజ్ఞాన్ ఐటీఐ కళాశాలలో 2024–25 విద్యాసంవత్సరానికి గాను నాలుగో విడత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.హరికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు ఈనెల 20వ తేదీలోపు సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకొని దరఖాస్తు ఫారం, టెన్త్ మెమో, పాస్‌ఫొటో, టీసీ, స్టడీ సర్టిఫికెట్ జతచేసి కళాశాలలో సమర్పించాలని ఆయన కోరారు.

మండల సమాఖ్య అధ్యక్షురాలిగా స్వప్న


బొడ్డు స్వప్న

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన బొడ్డు స్వప్న ఇందిరా క్రాంతి పథం మండల సమాఖ్య అధ్యక్షురాలిగా బుధవారం ఎన్నికయ్యారు. ఆమె మూడేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగనున్నారు. స్వప్న తిమ్మాపురం గ్రామ సంఘబంధం అధ్యక్షురాలిగా పనిచేస్తూ మండల సమాఖ్య అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు.

పక్కా భవనాలు నిర్మించాలి

నాగారం : మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించాలని సీపీఎం మండల కార్యదర్శి కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలం ఏర్పడి 8ఏళ్లు గడుస్తున్నా నేటికి ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేవన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతుండడంతో అక్కడ మౌలిక వసతులు లేక ప్రజలు, అధికారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించాలని కోరారు. ఆయన వెంట పార్టీ నాయకులు కందె భిక్షం, గుడపూడి వెంకటేశ్వర్లు, అంజయ్య, రాములు, మహేందర్, పుల్లయ్య, సైదులు, మారయ్య, స్వరూప, కృష్ణ, పద్మ, యాదమ్మ తదితరులు ఉన్నారు.

కాలనీలో నీటి సమస్య పరిష్కరించాలని ధర్నా


కాళీ బిందెలతో ధర్నా చేస్తున్న కాలనీవాసులు

ఆత్మకూర్ (ఎస్) : మండలంలోని గట్టికల్ గ్రామ ఎస్సీకాలనీలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించాలని కాలనీ మహిళలు ఖాళీ బిందెలతో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. విద్యుత్ సమస్యతో గ్రామపంచాయతీ మోటార్ పనిచేయడం లేదని, చాలా రోజులుగా కాలనీలో నీరు సరఫరా కాక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. గ్రామపంచాయతీ మోటార్‌కు ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శికి విద్యుత్ ఏఈ హామీ ఇవ్వడంతో కాలనీవాసులు ధర్నా విరమించారు. కార్యక్రమంలో కాలనీ మహిళలు మడ్డి పుష్పలత, రంగు భాగ్యమ్మ, గిలకత్తుల జానకమ్మ, ఉయ్యాల పద్మ, అంకం సుజాత, మడ్డి రాజమ్మ, మడ్డి శ్రీను, అంజయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి


చెరువులో చేపపిల్లలను వదులుతున్న మత్స్య కార్మిక సంఘం నాయకులు

అర్వపల్లి : చెరువులు, కుంటల్లో పోసిన చేపపిల్లలను పెంచి మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పర్సాయపల్లి మత్స్య కార్మిక సంఘం చైర్మన్ అంకిరెడ్డి లింగయ్య కోరారు. మండలంలోని పర్సాయపల్లి గ్రామంలో గల ముత్యాలమ్మ చెరువు, జంగాలకుంటలలో మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం 5లక్షల చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అంకిరెడ్డి సుదర్శన్, అంకిరెడ్డి లింగయ్య, అరిగె నర్సయ్య, లింగయ్య, అరిగె వీరయ్య, భద్రయ్య, పెద్దలింగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బకాయిలు చెల్లించాలి

అర్వపల్లి : విద్యుత్ వినియోగదారులు, రైతులు బకాయిలను చెల్లించి నాణ్యమైన విద్యుత్ పొందాలని మండల విద్యుత్ ఏఈ వాస శ్రీకాంత్ కోరారు. జాజిరెడ్డిగూడెం, అర్వపల్లి లైన్‌మెన్‌గా కొనిరెడ్డి వెంకట్‌రెడ్డి, రామన్నగూడెం, కొత్తగూడెం ఏఎల్‌ఎంగా బి.గౌతమ్ బదిలీపై మండలానికి వచ్చారు. ఈ సందర్భంగా వారు బుధవారం జాయినింగ్ పత్రాలను అందుకున్నారు. అనంతరం జరిగిన విద్యుత్ సిబ్బంది సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో సబ్ ఇంజనీర్ గిరిబాబు, లైన్ ఇన్‌స్పెక్టర్ జోయల్, లైన్‌మెన్‌లు శ్యాంసుందర్‌రెడ్డి, వీరభద్రం, సతీష్‌రెడ్డి, జేఎల్‌ఎం నరేష్, సిబ్బంది హబీబ్, శ్రీను, శేఖర్, ఆపరేటర్లు పాల్గొన్నారు.

లోలెవల్ వంతెనలతో ఇక్కట్లు

- వర్షాకాలంలో నిలిచిపోతున్న గ్రామాల మధ్య రాకపోకలు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- ఏళ్లు గడుస్తున్నా ఏర్పాటు చేయని హైలెవల్ బ్రిడ్జీలు


అనంతారం–పొట్లపహాడ్ గ్రామాల మధ్య వంతెనపై ప్రవహిస్తున్న వరద (ఫైల్)


చీదెళ్ల–మాధవరం రోడ్డుపై ప్రవహిస్తున్న వరద (ఫైల్)

పెన్‌పహాడ్ : మండలంలోని ఆయా గ్రామాలకు వెళ్లే రహదారుల్లో గల వాగులపై ఉన్న లోలెవల్ వంతెనలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు కురిసినప్పుడు వాగులు ఉప్పొంగి లోలెవల్ వంతెనలపైకి వరదనీరు చేరుతోంది. దీంతో రాకపోకలకు ఆయా గ్రామాలకు వెళ్లే ప్రజలకు, విద్యార్థులకు అంతరాయం ఏర్పడుతోంది. ఎన్నో ఏళ్లగా ఎదురుచూస్తున్నా ఇప్పటికీ హైలెవల్ వంతెనల నిర్మాణానికి మోక్షం లభించడం లేదు. ప్రజాప్రతినిధులు, అధికారులు నిధుల మంజూరుకు కృషి చేస్తామని చెప్పడమే తప్ప, కార్యరూపం దాల్చడం లేదు.

రాకపోకలు నిలిచిపోతున్న గ్రామాలు..

మండలంలోని అనంతారం–పొట్లపహాడ్ గ్రామాలకు వెళ్లే రహదారి, చీదెళ్ల–మాధవరం, మాచారం–అనిరెడ్డిగూడెం గ్రామాల వాగులపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణాలు లేక అవస్థలు తప్పడం లేదు. వర్షాలు వచ్చినప్పుడు వివిధ పనుల కోసం ఇతర గ్రామాలకు వెళ్లాలంటే లోలెవల్ వంతెనలపై ప్రవహిస్తున్న వరదతో రోడ్డు దాటాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సివస్తుందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇక విద్యార్థులు కళాశాలలు, పాఠశాలలకు వెళ్లలేకపోతున్నారు. ఈ వాగులపై వంతెనలు నిర్మించాలని అనేక సార్లు విన్నవించుకున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి లోలెవల్ వంతెనల స్థానంలో హైలెవల్ వంతెనలు నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

హైలెవల్ వంతెనలు నిర్మించాలి

మండలంలోని అనంతారం–పొట్లపహాడ్ గ్రామాల మధ్య వాగులపై వంతెన నిర్మించాలి. ఆయా గ్రామాలకు వెళ్లేందుకు లోలెవల్ వంతెనపై వాగుపారే సమయంలో ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు, పాలకులు చొరవ చూపి హైలెవల్ వంతెన నిర్మించాలి.

– రమేష్, అనంతారం

ఇబ్బందులు పడుతున్నాం

ప్రభుత్వాలు మారుతున్నా హైలెవల్ వంతెనలు పూర్తి కావడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతిపాదనలకే పరిమితమవుతున్నారు. వర్షాలు కురిసే సమయంలో లోలెవల్ వంతెనలు దాటలేక విద్యార్థులు, వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

– నాగయ్య, పొట్లపహాడ్

ప్రతిపాదనలు పంపించాం



మండలంలో ఆయా గ్రామాలకు వెళ్లే మార్గాలలో వర్షాలకు లోలెవల్ వంతెనలపై వరద నీరు ప్రవహిస్తుంది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు నివేదించాం. హైలెవల్ వంతెనల నిర్మాణం చేపట్టడానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరుగానే నిర్మాణం చేపడతాం.

– యుగేంధర్, ఆర్‌అండ్‌బీ ఏఈ

స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలి


స్టడీ మెటీరియల్ విడుదల చేస్తున్న కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్, ఉపాధ్యాయ నాయకులు

సూర్యాపేటటౌన్ : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఉచితంగా అందించే ఎన్‌ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని టీపీయూఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వతం సంధ్యారాణి, యామా రమేష్ అన్నారు. టీపీయూఎస్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా అందించే నేషనల్ మీన్స్‌కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను బుధవారం పట్టణంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా తపస్ తనవంతు సామాజిక బాధ్యతగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేయనుందని, ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వినియోగించుకొని స్కాలర్‌షిప్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరచాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.అశోక్, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ ఎర్రంశెట్టి రాంబాబు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం


సమావేశంలో మాట్లాడుతున్న మల్లు లక్ష్మి

అర్వపల్లి : ప్రజా సమస్యలపై సీపీఎం నిరంతరం పోరాడుతుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. బుధవారం జాజిరెడ్డిగూడెం గ్రామంలో జరిగిన పార్టీ మహాసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయాలన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు రాయితీలు ఇస్తుందన్నారు. సీజనల్ వ్యాధులతో గ్రామాల్లో ప్రజలు అనారోగ్యాల బారినపడుతున్నారని వెంటనే ప్రత్యేక వైద్యబృందాలతో వైద్య సేవలందించాలని కోరారు. ఈ మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యుడు పులుసు సత్యం, మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, చెన్నబోయిన వీరయ్య, శిగ వెంకన్న, రవి, శ్రీను, శ్రీకాంత్, రవికుమార్, వినయ్, కొమ్ము విజయ్, రాములు, అబ్బులు, యాదగిరి, రాములు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును ప్రైవేట్ కంపెనీలకు అప్పగించొద్దు


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

భానుపురి (సూర్యాపేట) : భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును, పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించొద్దని డిమాండ్ చేస్తూ భవన నిర్మాణ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంట నాగయ్య, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్క సోమయ్యగౌడ్ మాట్లాడారు. రాష్ట్రంలో 25లక్షల మంది భవన నిర్మాణ కార్మికులకు చెందిన స్కీంలను ప్రైవేట్, కార్పొరేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో కార్మికులకు పెన్షన్లు, వారి పిల్లలకు స్కాలర్‌షిప్‌లు, సొంత గృహవసతి అమలు చేస్తుంటే తెలంగాణలో మాత్రం కార్మిక సంఘాలకు అడ్వైజరీ కమిటీలు ప్రాతినిధ్యం ఇవ్వకుండా విచ్చలవిడిగా అధికారులు సొంత నిర్ణయాలు తీసుకుంటూ కోట్లాది రూపాయలను వృథా చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ సంస్థలకు సంక్షేమ బోర్డును అప్పగించడం వారికి లాభాలు కట్టబెట్టే చర్యలో భాగమే అన్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు అనంతుల మల్లయ్య, మాలి లింగయ్య, చిక్కుల ఉపేందర్, వేణు, వెంకన్న, మంజుల, పద్మ, జహంగీర్, నర్సిరెడ్డి, రామనర్సయ్య, ఉపేందర్, శ్రీను, కుమార్ పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం


ఆత్మకూర్ (ఎస్) : కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

తుంగతుర్తి : క్రీడలతో విద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని మండల విద్యాధికారి బోయిని లింగయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందన్నారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులు జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం అండర్–14, 17 విభాగాల్లో బాల, బాలికలకు ఖో–ఖో, వాలీబాల్ క్రీడలను నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు అల్వాల ప్రవీణ్‌కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు యాకయ్య, యాదయ్య, అంబేద్కర్, కార్తీక్‌రెడ్డి, శ్రీనివాస్, మహేష్, వంశీకృష్ణ, సంతోష్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడోత్సవాలు ప్రారంభం

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని ఏపూరు జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో నిర్వహిస్తున్న మండల స్థాయి పాఠశాలల క్రీడోత్సవాలను బుధవారం ఎస్ఐ సైదులుగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడలలో నైపుణ్యం సాధించాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కన్వీనర్, మండల విద్యాధికారి ధారాసింగ్, మండల నోడల్ అధికారి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్‌దే


నాగారంబంగ్లా నుంచి కొడకండ్లకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులు

నాగారం : ఎస్సారెస్పీ కాల్వలు తవ్వించి, తుంగతుర్తి నియోజకవర్గానికి సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం జనగాం జిల్లా కొడకండ్ల మండలం బయ్యన్నవాగు రిజర్వాయర్ నుంచి ఎస్సారెస్పీ కాల్వ ద్వారా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు గోదావరి జలాలను విడుదల చేస్తున్న సందర్భంగా మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికేందుకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గానికి గోదావరి జలాలను విడుదల చేసేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే సామేల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వెళ్లిన వారిలో మాజీ సర్పంచ్ కన్నెబోయిన రాంమూర్తి, కొనిరెడ్డి మోహన్‌రెడ్డి, బయ్యం లింగయ్య, బయ్యం వెంకన్న, కొనిరెడ్డి లింగారెడ్డి, పులగం సంజీవరెడ్డి, నర్సింహారెడ్డి, చీరిక నరేందర్‌రెడ్డి, గుంటకండ్ల సంజీవరెడ్డి, తోడుసు వీరయ్య, మంగదుడ్ల వీరయ్య, పాశం సోమిరెడ్డి, కొనిరెడ్డి రవీందర్‌రెడ్డి, శ్యామల యాదగిరి, కన్నెబోయిన వీరయ్య, గుంటకండ్ల వేణుగోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పాత టైం టేబుల్ అమలు చేయాలి


ఆందోళన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

తుంగతుర్తి : గురుకుల పాఠశాలల్లో నూతన టైం టేబుల్ మార్చి, పాత టైం టేబుల్‌ను అమలు చేయాలని బుధవారం మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పాత టైం టేబుల్‌ను అమలు చేయాలని, గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించాలన్నారు. విద్యార్థుల డైట్ చార్జీలను పెంచి వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఉమారాణి, మైనార్టీ గురుకులం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చివ్వెంల : మండల పరిధిలోని ఐలాపురం గ్రామానికి చెందిన నక్క వీరస్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడు ప్రాథమిక సహకార సంఘం బ్యాంకులో సభ్యుడిగా ఉండడంతో పీఏసీఎస్ చైర్మన్ మారినేని సుధీర్‌రావు మృతుడి కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయంతో పాటు, నిత్యావసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ కుర్ర సైదులు, సీఈఓ శ్రీనివాస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీపై వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం


సూర్యాపేటలో బీజేపీ నాయకుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


తుంగతుర్తి : నిరసన వ్యక్తం చేస్తున్న ఎన్‌ఎస్‌యూఐ నాయకులు

తుంగతుర్తి : లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై బీజేపీ ఢిల్లీ మాజీ ఎమ్మెల్యే తర్విందర్‌సింగ్ మార్వా, కేంద్ర మంత్రి రవ్‌నీత్ బిట్టులు చేసిన అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉన్నాయని ఎన్‌ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు కొండగడుపుల ప్రవీణ్‌కుమార్ అన్నారు. వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం మండల కేంద్రంలోని మెయిన్‌రోడ్డుపై ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. బీజేపీ నాయకులు తమ ఇష్టానుసారంగా బెదిరింపులకు పాల్పడుతుంటే ప్రధానమంత్రి నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షా స్పందించకపోవడం విచారకరమన్నారు. బీజేపీ హింసను ప్రోత్సహిస్తుందని, ఈ బెదిరింపులను ఖండిస్తూ తర్వీందర్ సింగ్ మార్వా, రవ్‌నీత్ బిట్టుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెండెం రాంమూర్తి, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు ఉమేష్, శ్రీకాంత్, సోహేల్, భరత్, జమాల్, ప్రదీప్, ఈశ్వర్, సజ్జీవ్, స్వరూప్, రంజాన్, సిద్దు, ప్రశాంత్ పాల్గొన్నారు.

సూర్యాపేట : కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పట్టణంలోని కొత్తబస్టాండ్ వద్ద బీజేపీ నాయకుల దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా పీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు మాట్లాడారు. బీజేపీ నాయకులు వెంటనే రాహుల్‌గాంధీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ తర్విందర్ సింగ్ బిట్టు, సంజయ్ గైక్వాడ్‌లపై పోలీసులు అటెంప్ట్ మర్డర్ కింద కేసు నమోదు చేయాలన్నారు. ప్రజా సమస్యల గురించి మాట్లాడకుండా బీజేపీ నాయకులు ఇష్టంవచ్చినట్లు మాట్లాడుతున్నారని, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని బీజేపీ నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం


పౌష్టికాహారంపై వివిధ వేషధారణలో చిన్నారులతో అవగాహన కల్పిస్తున్న అధికారులు

నూతనకల్ : ప్రతిఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవడంతోనే సంపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందుతారని సీడీపీఓ శ్రీవాణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకొని సంపూర్ణమైన ఆరోగ్యం కోసం కృషి చేయాలని కోరారు. యుక్త వయస్సులో ఉన్న బాలికలు, గర్భిణులు, బాలింతలతో పాటు 6సంవత్సరాలలోపు వయస్సు కలిగిన ప్రతిఒక్కరూ పోషకాహారాన్ని తీసుకొని రక్తహీనత, బరువు కోల్పోవడంతో పాటు మొదలగు వాటిని నివారించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సునీత, మండల వైద్యాధికారి అశ్రితారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మంజుల తారెడ్డి, పీహెచ్‌ఎస్ తారమ్మ, వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం


ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

చివ్వెంల : మండల పరిధిలోని తిమ్మాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న చిట్టిపోలు గిరిప్రసాద్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సహ ఉపాధ్యాయులు బుధవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన రూ.10వేల నగదులో రూ.5వేలు పాఠశాల సైన్స్ ల్యాబ్ పరికరాల కోసం హెచ్‌ఎంకు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎ.రేణుక, ఏఏపీసీ చైర్మన్ యేలేంద్ర, ఉపాధ్యాయులు రూబీనా, జానిషరీఫ్, నాగస్వామి, ఏడుకొండలు, ప్రసన్నకుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాత ఓటరు జాబితానే కొనసాగించాలని వినతి


పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేస్తున్న కరుణకుమార్

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో 12వార్డులకు సంబంధించి పాత ఓటరు జాబితానే కొనసాగించాలని మాల మహానాడు జాతీయ నాయకుడు రెంటాల కరుణకుమార్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నెహ్రూనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. 1నుంచి 12వార్డుల వరకు ఓటర్ల మార్పిడి జరగకుండా గతంలో ఉన్న విధంగానే వార్డుల వారీగా ఓటర్లను ఉంచి కుటుంబ సభ్యులను మాత్రమే సరిచేసి ఓటరు లిస్టు తయారు చేయాలని, కొత్త ఓటర్లు నమోదైతే వారి కుటుంబం ఏవార్డులో ఉందో అక్కడ వారిని చేర్చాలని సూచించారు. ఒక వార్డులో ఉన్న ఓటర్లను తీసి పక్క వార్డులో కలిపితే ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. పాత ఓటర్ జాబితానే కొనసాగిస్తూ కుటుంబ సభ్యులందరూ ఒకేచోట ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో నిమ్మల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముసాయిదా ఓటరు జాబితాపై నేడు సమావేశం

అర్వపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ముసాయిదా ఓటరు జాబితాపై అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ తుమ్మల పవన్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

నాగారం : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ముసాయిదా ఓటరు జాబితాపై అన్ని రాజకీయ పార్టీల నాయకులతో మండల స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ధార శ్రీనివాస్ తెలిపారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు.

ఆత్మకూర్ (ఎస్) : గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ జాబితాపై గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నూతనకల్ : ముసాయిదా ఓటరు జాబితాపై నేడు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించే అవగాహన సదస్సుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు హాజరు కావాలని ఎంపీడీఓ సునీత కోరారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. ఓటరు జాబితా అభ్యంతరాలపై నిర్వహించే కార్యక్రమానికి విధిగా అన్ని రాజకీయ పక్షాలు హాజరై తప్పిదాలను అరికట్టాలన్నారు.

పెన్‌పహాడ్ : గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఓటరు ముసాయిదా జాబితాపై నేడు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించే అవగాహన సదస్సుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు హాజరు కావాలని ఎంపీడీఓ వెంకటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ

మద్దిరాల : ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చందుపట్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛతాహి కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. రోజురోజుకు విషజ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని, వాటిని కట్టడి చేయాలంటే వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే ప్రధాన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఏపీఓ గుండు వెంకన్న, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తిభావం కలిగి ఉండాలి


నిమజ్జనంలో పాల్గొన్న యువకులు

సూర్యాపేట : ప్రతిఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలని పిడమర్తి మల్లన్న యువసేన నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు. బుధవారం పట్టణంలోని రాజీవ్‌నగర్ పిడమర్తి మల్లన్న చౌరస్తా 23వ వార్డులో ఏర్పాటు చేసిన గణనాథుడి నిమజ్జనం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహం వద్ద నిర్వహించిన లడ్డూ వేలం పాటలో పట్టణానికి చెందిన బత్తుల హరిచరణ్ పాల్గొని రూ.1,01,016లకు దక్కించుకున్నారు.